నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

శనివారం 20 డిసెంబర్ 2025

పేజీలు - 08

ప్రజా సమస్యల పరిష్కారమే

ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి

ప్రజా సమస్యలను త్వరగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం చెన్నూరులోని ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ పరిష్కార వేదికలో ఆయన ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు

చెన్నూరు మేజర్న్యూస్: ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. ముఖ్యంగా ఇంటి స్థలాలు,పక్కా గృహాలు,రైతులకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలు, భూముల ఆన్‌లైన్ నమోదు సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు.అలాగే చెన్నూరు జాతీయ రహదారి విస్తరణలో ఇల్లు,స్థలాలు కోల్పోయిన బాధితులు తమకు ప్రత్యామ్నాయంగా ఇంటి స్థలాలు,పక్కా గృహాలు మంజూరు చేయాలని కోరారు. గ్రామాల్లో రోడ్లు,డ్రైనేజీలు, అంగన్వాడీ పాఠశాలలకు ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టాలని కూడా అర్జీల్లో పేర్కొన్నారు.ప్రజల సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే అక్కడే ఉన్న సంబంధిత శాఖల అధికారులను పిలిపించి వీలైనంత త్వరగా పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి కలిగిన నాయకుడని రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి,సంక్షేమ మార్గంలో నడిపిస్తున్నారని తెలిపారు.నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించి ఆయా మండలాల ప్రజా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ ప్రజా దర్బార్‌లో మూడు వందలకు పైగా వివిధ కేటగిరీలకు సంబంధించిన వినతులు అందాయని వాటన్నింటినీ సంబంధిత శాఖల అధికారుల ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు.అనంతరం చెన్నూరు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నిర్వహించిన జాతీయ ఇంధన భద్రత ..మిగతా 2పేజీలో

ధనలక్ష్మి దేవిగా

వాసవిమాత

- భక్తులకు దర్శనభాగ్యం

వేంపల్లె మేజర్న్యూస్: స్థానిక శ్రీకన్యకాపరమేశ్వరి దేవస్థానంలో వాసవిమాత, ధనలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ వెల్లడించారు. శుక్రవారం ధనుర్మాసం సందర్భంగా ఆలయ అర్చకుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో విశేష పూజలు నిర్వహించారు. మూల విరాట్ అమ్మవారిని ధనలక్ష్మి దేవిగా, ఉత్సవ విగ్రహా అమ్మవారికి కల్పవృక్ష పత్రాలతో అలంకరించారు. సూర్యోదయానికీ ముందు ఏకా, ద్వితీయ, తృతీయ, పంచావర్తులు, నక్షత్ర, రథ, కుంభ హారతులతో పాటు మహా మంగళహారతి వేద మంత్రోచ్చరణతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి శుక్రవారం ప్రత్యేక అలంకారం చేసి విశేష పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తున్నట్లు వివరించారు. అలాగే వాసవిమాత ను పల్లకిలో ప్రాకారోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, ఆలయ నిర్వాహకుడు మిట్టామోహన్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

భూమిలేని నిరుపేదలకు చట్టపరంగా భూమిని

అందించటమే తన లక్ష్యం

ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

మైదుకూరు మేజర్న్యూస్: కడప ఆర్, బి గెస్ట్ హౌస్ మీటింగ్ హాల్ నందు రెవిన్యూ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్. త్వరలో సచివాలయం నందు మంత్రి నారా లోకేష్ ను కలిసి ఇప్పటి వరకు పూర్తి చేసిన భూ సర్వే వివరాలు గురించి చర్చించనున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే బ్రహ్మంగారిమఠం మండలం నందు చేపట్టిన బోగస్ ఆన్లైన్ భూముల గుర్తింపు ప్రక్రియ యొక్క పురోగతి మీద రెవిన్యూ అధికారులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా బద్వేల్ రెవిన్యూ డివిజన్ ఆఫీసర్ చంద్ర మోహన్ వివరిస్తూ ఇప్పటికే చాలా గ్రామాలలో ఫీల్డ్ వర్క్ మొదలుపెట్టి, పూర్తి చేయటం జరిగిందని తెలిపారు. చాల రెవిన్యూ గ్రామాలలో ప్రభుత్వ ..మిగతా 2పేజీలో

ప్రజల సమస్యల

పరిష్కారమే ధ్యేయం

ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు, మేజర్న్యూస్: ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక నెహ్రూ రోడ్డు లోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు ప్రజా దర్బార్ నిర్వహించి ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరిస్తూ సమస్యలను తెలుసుకున్నారు. వీటన్నింటినీ త్వరితగతిన పరిష్కరించైలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరేలా చూడటం ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడం తమ ప్రధాన బాధ్యత అని వివరించారు.

చిన్నచౌకు పోలీస్ స్టేషన్‌ను

తనిఖీ చేసిన డిఎస్పీ

కడప క్రైమ్, మేజర్న్యూస్ : కడప నగరంలోని చిన్న చౌకు పోలీస్ స్టేషన్ ను కడప డి.ఎస్పీ ఎ.వెంకటేశ్వర్లు శుక్రవారం వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ పోలీసుస్టేషన్ ప్రాంగణం, లాక్అప్స్, రికార్డులు, కేస్ డైరీ (సీడీ) ఫైళ్లను సమగ్రంగా పరిశీలించారు. స్టేషన్ సిబ్బందితో మాట్లాడి విధుల నిర్వహణలో మరింత క్రమశిక్షణ, పారదర్శకత, ప్రజా సేవా దృక్పథంతో పని చేయాలని సి.ఐ ఓబులేసుకు సూచించారు. స్టేషన్‌లో శుభ్రత, రికార్డుల నిర్వహణ, సాంకేతిక వనరుల వినియోగం, ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అలాగే ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో చిన్నచౌక్ సి.ఐ ఓబులేసు,ఎస్.ఐలు రాజరాజేశ్వరరెడ్డి, రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

భూమిలేని నిరుపేదలకు చట్టపరంగా భూమిని అందించటమే తన లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

భూములను అక్రమంగా ఆక్రమించుకొని, దొంగ పత్రాలు సృష్టించి సాగులో ఉన్నారు అని, అలాంటి వారిని గుర్తించటం జరిగింది అని తెలిపారు. ప్రతి సర్వే నెంబర్ ను క్షున్నంగా పరిశీలించవలసినదిగా ఎమ్మెల్యే మరోసారి తెలిపారు. ఎమ్మెల్యే కి రెవిన్యూ అధికారులు ఇప్పటి వరకు చేపట్టిన భూ పరిశీలన వివరాలను తెలపగా ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా, అర్హులకు అన్యాయం జరగకుండా,నిష్పక్షపాతంగా ఈ ప్రక్రియ ఈ నెలాఖరు లోపు పూర్తి చెయ్యవలెను అని తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమం వలన భూమి లేని నిరుపేదలకు, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ భూమిని చట్టపరంగా పంచటమే తన లక్ష్యమని తెలిపారు. భూమి లేను నిరుపేదలను గుర్తించే ప్రక్రియ కూడా అతి త్వరలో గ్రామ సభలు మొదలు పెట్టి గుర్తించటం జరుగుతుంది అని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ శిరీషా, ఎమ్మార్వో కార్తీక్ మరియు రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

రామిరెడ్డి ఫార్మాసి కళాశాలలో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్: ఊటుకూరు ప్రకృతి నగర్‌లోని రామిరెడ్డి ఫార్మసీ కళాశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. నెల్సన్ కుమార్ ఆధ్వర్యంలో అధ్యాపకులు సలోమి, కల్పన, సుచరిత, గ్లోరి, రినిజయ్ సమన్వయంతో విద్యార్థుల కేరింతల మధ్య వేడుకలు ఉత్సాహంగా సాగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా క్రైస్తవ సంఘం సెక్రటరీ గుంటూరు శ్రీనివాస్ రావు హాజరై మాట్లాడారు. భవిష్యత్, వర్తమాన, గతకాల భయాలన్నింటినీ పోగొట్టేది దేవుడేనని, జీవితాన్ని ప్రార్థనతో పాటు స్నేహభావంతో గడపాలని విద్యార్థులకు సూచించారు. ప్రిన్సిపల్ డా. నెల్సన్ కుమార్ భావోద్వేగంతో మాట్లాడుతూ, కళాశాలలో అన్ని మతాలకు చెందిన విద్యార్థులు కలిసి ఆనందంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం ఆనందకరమని అన్నారు. ప్రపంచమంతా ఇలానే ఐక్యతతో కలిసి జీవిస్తే యుద్ధాలు ఉండవని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచుకుంటూ 'జాయ్‌ఫుల్ క్రిస్మస్' శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతాక్లాస్ వేషధారణలో వచ్చిన విద్యార్థి బహుమతులు పంచుతూ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వేడుకలు ఆనందోత్సాహాలతో ముగిశాయి.

పల్స్ పోలియో గోడ పత్రాలు విడుదల చేసిన వైద్యాధి కారులు

కలసపాడు మేజర్‌న్యూస్: ఈ నెల 21 వ తేదీన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం విజయ వంతం చేయాలని కలస పాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు . డా,శైలజ , డా. సాయి తేజ తెలిపారు. పల్స్ పోలియో కు సంబంధించిన గోడ పత్రాలు, బ్యానర్స్ విడుదల చేసి అన్ని గ్రామాలకు పంపిణీ చేశారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమానికి 0 నుండి 5 సం. లోపు పిల్లలను 2841 మందిని గుర్తించమని మొత్తం 40 పోలియో బూత్‌లు ఏర్పాటు చేశామని 160 మంది బూత్ స్థాయి సిబ్బందిని నియమించామని తమ పిల్లలకు తప్పక ఈ రెండు పోలియో చుక్కలు వేయించి ఈ పోలియో నిర్మూలించాలని వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి వెంకట సుబ్బమ్మ, రూట్ సూపర్ వైజర్స్ రామ తీర్థం, నవీన్ కుమార్, శ్రీను, ఎమ్ ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎం లు, ఆశ లు పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

వారోత్సవాలలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజలకు ఇంధన పొదుపుపై అవగాహన కల్పించారు.డిసెంబర్ 14 నుంచి 20 వరకు ఈ వారోత్సవాలు జరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ విద్యుత్ పొదుపుపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఎల్ఈడీ లైట్ల వినియోగంతో కరెంట్ ఆదా సాధ్యమవుతుందని తెలిపారు.ఎస్సీ,ఎస్టీలకు ఉచితంగా సోలార్,అలాగే నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. చెన్నూరులో కొత్త రోడ్ల నిర్మాణం, బెస్తకాలని ప్రాంతంలో ఇండ్లపై ఉన్న విద్యుత్ తీగల మార్పు, కిలోమీటర్ల మేర కొత్త పోల్స్ ఏర్పాటు చేసి మెరుగైన విద్యుత్ సరఫరా కల్పించామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా ఏఈ రామలింగారెడ్డిని అభినందించారు.ఏఈ రామలింగారెడ్డి మాట్లాడుతూ, చెన్నూరు టౌన్‌లో పాతబడిన కేబుల్ లైన్లను పూర్తిగా మార్చేందుకు ఎమ్మెల్యే పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఆర్‌డీఎస్ స్కీమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, తహసీల్దార్ సరస్వతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హర్ష నాయక్,టీడీపీ మండల కన్వీనర్ కల్లూరు విజయభాస్కర్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఇందిరెడ్డి శివారెడ్డి,కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ తాడి గొట్ల వెంకటసుబ్బారెడ్డి,సింగిల్ విండో అధ్యక్షులు ముండ్ల శ్రీనివాసుల రెడ్డి,బిజెపి మండల అధ్యక్షులు పెడబల్లె వెంకటరామిరెడ్డి, మైనార్టీ నాయకులు షబ్బీర్,వేల్పుల సుబ్రహ్మణ్యం, మన్నూర్ అక్బర్,పవన్ కుమార్ రెడ్డి,ఓబుల్ రెడ్డి,రాంప్రసాద్, శ్రీనివాసులు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు తొలగించడం దుర్మార్గం : సిఐటియు

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర సిఐటియు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ పేరుతో ఉన్నటువంటి ఉపాధి హామీ పథకాన్ని "వీబి జి రామ్ జి" అనే పేరుతో పార్లమెంటులో ఆమోదించడం దుర్మార్గమని ఉపాధ్యక్షులు బైరప్రసాద్ పేర్కొన్నారు.అన్నీ మండల కేంద్రాలలో ఉపాధి కూలీలు, మేటీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రజలతో కలిసి పోరుమామిళ్లలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఉపాధి పేరుతో కేంద్ర ప్రభుత్వం 90% ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వం 10% మేలన్నారు.అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం 60% ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వం 40% ఇవ్వడం దుర్మార్గమని గాంధీ విగ్రహానికి సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు యన్ భైరవప్రసాదు, ఫీల్డ్ అసిస్టెంట్ పోరుమామిళ్ల రీజినల్ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 2025 సంవత్సరంలో కాంగ్రెస్ గవర్నమెంట్ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు భారతదేశాన కమ్యూనిస్టు పార్టీల భావజాలతో యూపీఏ ప్రభుత్వం కమ్యూనిస్టులు ఏకధాటిగా ఉపాధి హామీని తీసుక వచ్చిందని వారన్నారు. సిపిఎం పార్టీఆరోజు వందమంది ఎంపీలతో మహాత్మా గాంధీ పేరుతో గ్రామీణ ఉపాధి హామీ పథకం తీసుకొని రావడం జరిగిందన్నారు. బిజెపి ప్రభుత్వం ఉపాధిలో ఉన్నటువంటి లక్షలాది మంది ఉద్యోగుల కడుపు కొడుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బీజేపీ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్నటువంటి రాష్ట్ర కూటమి ప్రభుత్వం దుర్మార్గంగా గాలికి వానకు కొట్టుకు పోతాయని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి మహాత్మా గాంధీ పేరును ఉపాధి హామీ పథకంలో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో ఉన్నటువంటి ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ సెంట్లు ఈసీలు ఏపీఓలు మేటీలు కూలీలు అందరితో పెద్ద ఉద్యమము పోరాటం



చేస్తామని వారు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి అధ్యక్ష కార్యదర్శులు ప్రధాన కార్యదర్శులు రంగయ్య తిరుపాలు రామయ్య కృష్ణయ్య రామకృష్ణ మాధవి లత దుర్గాప్రసాద్ సిద్దయ్య ప్రవీణు కవిత బాలుడు ప్రదీప్ స్వాతి భరత్ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రేపు కడపలో వడ్డె ఓబన్న విగ్రహావిష్కరణ

వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దేరంగుల శ్రీనివాసులు

కడప టౌన్, మేజర్ న్యూస్ : కడప నగరంలోని కడప,తిరుపతి బైపాస్ సర్కిల్లో ఈ నెల 21 ఆదివారం ఉదయం 10 గంటలకు స్వాతంత్ర సమరయోధుడు, వడ్డెర జాతి ఆణిముత్యం వడ్డె ఓమన్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కడప జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు దేరంగుల శ్రీనివాసులు (సింహాద్రి) తెలిపారు. శుక్రవారం నగరంలోని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింహాద్రి మాట్లాడుతూ వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్,కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవరెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసరెడ్డిలు హాజరవుతారని తెలిపారు. ప్రత్యేక ఆహ్వానితులుగా శ్రీ చైతన్య విద్యాసంస్థల అసిస్టెంట్ జనరల్ మేనేజర్ దేరంగుల రమణయ్య, ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ గండికోట వెంకటసుబ్బయ్య లు విచ్చేస్తారని తెలిపారు. కడప జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు బత్తల జానకిరామ్, కడప జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం గౌరవ సలహాదారులు బత్తల లింగమూర్తిలు పాల్గొంటారని తెలిపారు. అనంతరం అనంతరం బత్తల లింగమూర్తి మాట్లాడుతూ ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కడప జిల్లా వడ్డెర సంక్షేమ

సంఘం అధ్యక్షులు దేరంగుల శ్రీనివాసులు (సింహాద్రి) వహిస్తారని తెలిపారు. వడ్డెరల ఆత్మగౌరవానికి ప్రత్యేకంగా నిలిచిన వడ్డే ఓబన్న1807 జనవరి 11న కర్నూలు జిల్లా నొస్సం నందు సుబ్బన్న,సుబ్బమ్మ దంపతులకు జన్మించారని చెప్పారు.స్వాతంత్ర సమరంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు అని కొనియాడారు.కడపలో వారి విగ్రహాన్ని ప్రతిష్టిం చడం ద్వారా భావితరాల వడ్డెరలకు ఎంతో స్ఫూర్తిదాయకమని తెలిపారు.ఈ సమావేశంలో వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ గండికోట వెంకటసుబ్బయ్య, గౌరవ అధ్యక్షులు బత్తల జానకిరామ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తల శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తల వెంకట్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బండారు మల్లికార్జున కోశాధికారి గంపా శివ, నగర అధ్యక్షులు రాయచోటి సుబ్రహ్మణ్యం, బత్తల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వడ్డే ఓబన్న త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలి

ఓబన్న విగ్రహ నిర్మాణ భూమిపూజ కార్యక్రమంలో
టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి

కడప రూరల్, మేజర్‌న్యూస్: వడ్డెర ఓబన్న సేవలు, త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి పేర్కొన్నారు. నగరంలోని జె ఎం జె సర్కిల్లో వడ్డే ఓబన్న విగ్రహ నిర్మాణానికి శుక్రవారం వారు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజానికి ఆదర్శంగా నిలిచిన నాయకుల స్మరణకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని చెప్పారు. ముందుగా వడ్డెర నాయకులు అక్కడికి చేరుకున్న ఎమ్మెల్యే మాధవి, శ్రీనివాస రెడ్డిలను పూలమాలలు వేసి, దుశ్యాలవాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

పులివెందుల, మేజర్‌న్యూస్: సీఎం సహాయ నిధి పేదల కుటుంబాలకు వరమని స్టేట్ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్ అన్నారు. స్థానిక పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆఫ్రిజా అను మహిళ అనారోగ్యం సంబంధించి వారి కుటుంబ సభ్యులైన కొమ్మది షరీఫ్ అయినటువంటి లబ్ధిదారులకు ఐదు లక్షల 70 వేల రూపాయల చెక్కు స్టేట్ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఈ సహాయనిదికి తోడ్పడిన ముఖ్యమంత్రికి నియోజకవర్గ ఇన్చార్జి మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డికి,వేంపల్లి పరిశీలకుడు అంజుగుట్ట రఘునాథరెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్, బాబు షరీఫ్, రాము తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సిబ్బందికి 5జి మొబైల్స్

పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని అంగన్వాడి సిబ్బందికి మొబైల్ ఫోన్లు పంపిణీ చేసిన తుంగభద్ర ప్రాజెక్ట్ హై లెవెల్ చైర్మన్ మా రెడ్డి జోగిరెడ్డి పంపిణీ చేశారు ఈ సందర్భంగా జోగిరెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి మరియు డిజిటలైజేషన్‌కు కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన అంగన్వాడీ సిబ్బందికి ప్రభుత్వం కేటాయించిన శామ్‌సంగ్ గెలాక్సీ 5జి ఫోన్లను పంపిణీ చేశారు. ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవడం ద్వారా క్షేత్రస్థాయిలో పనితీరు మెరుగుపడుతుందన్నారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారుల పౌష్టికాహార వివరాలు, ఆరోగ్య సూచికలను ఎప్పటికప్పుడు నమోదు చేసేందుకు ఈ 5జి ఫోన్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడంలో,అమలు చేయడంలో అంగన్వాడీల పాత్ర కీలకమని, వారికి ఈ స్మార్ట్ ఫోన్లు మరింత శక్తినిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి ఎడ్యుకేషన్ ఇన్ఫ్రాస్ట్రాచర్ డైరెక్టర్ అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, ఆర్డీవో చిన్నయ్య, అధికారులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య

పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల పరిధిలోని చిన్నరంగాపురంలో నీరు నిలిచిన చోట దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు దోమ లార్వా దశలోనే నిర్మూలన కొరకు నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వదలడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ దోమల లార్వా నిర్మూలనలో ఆయిల్ బాల్స్ ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తాయి. నీటి మీద ఆయిల్ పొర ఏర్పడుతుంది లార్వా శ్వాస తీసుకోలేక మరణిస్తాయి.సాధారణ ఆయిల్ కంటే ఆయిల్ బాల్స్ ప్రభావం ఎక్కువ కాలం ఉంటుంది తరచూ వేయాల్సిన అవసరం ఉండదు. దోమలు వృద్ధి చెందకుండా ఉండాలి అంటే నీరు నిల్వ ఉండకుండా చేయడం, వారానికి ఒకసారి ఫ్రైడే%–%డ్రైడే పాటించడం. పాత టైర్లు, డబ్బాలు, కొబ్బరి చిప్పలు తొలగించడం, నీటి ట్యాంకులు, డ్రమ్ములను మూతలతో ఉంచడం, మురుగు నీటి సరైన ప్రవాహం, నిర్మాణ ప్రదేశాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని అని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్తలు శేషగిరి నాయక్, ప్రశాంతి, మహిళా పోలీస్ కవిత పాల్గొన్నారు.

సొంత ఆదాయ వనరులు మీద సమీక్ష

స్వామిత్వ ప్రాజెక్టు డైరెక్టర్ నిశాంత్ రెడ్డి

దువ్వూరు, మేజర్‌న్యూస్ : గ్రామపంచాయతీలకు సొంత ఆదాయ వనరుల మీద దృష్టి సాధించాలని స్వామిత్వ అష్ట ప్రాజెక్టు డైరెక్టర్ నిశాంత్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల అధికారులతో వీడియో కానారెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలోని నివాస ప్రాంతాల ఆస్తుల సర్వే మరియు మ్యాపింగ్ కోసం భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం పథకం అని తెలిపారు. ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యాలు ఆస్తుల యాజమాన్య హక్కుల రికార్డులను సృష్టించడం, ఆస్తి వివాదాలను తగ్గించడం, డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి ఖచ్చితమైన జి ఎల్ ఎస్ మ్యాప్ లను ఉపయోగించుకోవడానికి వీలు కల్పించి ఆర్థిక స్థిరత్వం తీసుకురావడం దీని ద్వారా పాపర్టీ కార్డు జారీ చేయబడతాయని తెలిపారు. ఈ వీడియో కాన్ఫిడెన్స్‌లో మండల అభివృద్ధి అధికారి జె.సుబ్బారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవోలు హరికృష్ణయాదవ్, వెంకటరమణారెడ్డి, సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

నిండుజీవితానికి రెండు చుక్కలు

తొండూరు, మేజర్‌న్యూస్ : పల్స్ పోలియో కార్యక్రమం గూర్చి మండల టాస్క్ ఫోర్స్ సమావేశం తహసిల్దార్ వారి కార్యాలయంలో డాక్టర్ సుభాషిణి ఆధ్వర్యంలో తహసీల్దార్ రామచంద్రుడు సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ 21.వ తేది ఆదివారం మండలంలో అప్పుడే పుట్టిన బిడ్డల నుండి 5 సంవత్సరంలోపు పిల్లలకు 1908 మంది పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయుటకు 28 బూతుల ద్వారా 56 మంది సిబ్బందితో (ఆరోగ్య సిబ్బంది. అంగవాడి కార్యకర్తలు,వాలంటీర్లు), పర్యవేక్షణ కొరకు 4 రూట్ సూపర్ వైసర్లు,మరియు 2 మొబైల్ బృందాలను ఏర్పాటు చేశారని తెలియచేశారు మండలంలోని రెండు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమము విజయవంతం కావడానికి అన్ని శాఖల సహకారం అందించాలని కోరారు తహసిల్దార్ రామచంద్రుడు గారు మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్నటు వంటి 5 సంవత్సరం లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించాలని తల్లితండ్రులను కోరారు. అలాగే గ్రామ స్థాయిలో పని చేయుచున్న రెవెన్యూ సిబ్బంది మరియు అన్ని శాఖలు ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలని పోలియో రహిత భారతదేశం మన లక్ష్యమని తెలిపారు. ఈ సమావేశం లో డాక్టర్ సుభా షిణి, కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని విజయ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మల్లయ్య ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్రమణ్యం, హెల్త్ అసిస్టెంట్లు సతీష్, నాగేశ్వరీ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

స్క్రబ్ టైఫస్ జ్వరాలపై ప్రజలకు అవగాహన

కడప టౌన్, మేజర్‌న్యూస్: యు.పి.హెచ్.సి.పాత కడప సచివాలయం దేవుని కడప పరిధిలో గల వైఎస్సార్ కాలనీలో ఫ్రైడే డ్రైడే ప్రోగ్రాం ద్వారా స్క్రబ్ టైపస్ జ్వరాలపై అవగాహన కల్పించడమైనది.ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్ మోహన్ మాట్లాడుతూ జ్వరం జలుబు దగ్గు వొళ్ళు నొప్పులు శరీరము పైన నల్లటి మచ్చలు దద్దులు మొదలైన లక్షణాలు ఉన్నవారు స్క్రబ్ టైఫస్ ఫీవర్‌గా అనుమానించి డాక్టర్ పర్యవేక్షణలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలని స్క్రబ్ టైపస్ వ్యాధి ప్రాణంతక జ్వరం కాదని సకాలంలో చికిత్స తీసుకోవడం వలన నయమవుతుందని పశుపాకల దగ్గర గడ్డివాములు ఎరువు దిబ్బలు పంటపొలాల పనులకు వెళ్లే రైతులు రైతు కూలీలు శరీరానికి పూర్తిగా కప్పిఉండే దుస్తులు కాళ్లకు బూట్లు చేతులకు తోడుగులు ధరించాలని ప్రజలకు అవగాహనా కల్పించడమైనది వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల శుభ్రత పాటించాలని తద్వారా స్క్రబ్ టైపస్ డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా తదితర అంటువ్యాదులు ప్రభల కుండా ఆరోగ్యాని కోపాడుకోవచ్చునని తెలపడమైనది ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సాయిదివ్య,ఆశ రవణమ్మ ప్రజలు పాల్గొన్నారు.

హిందూ-ముస్లిం ఐక్యతకు అష్ఫాకుల్లా ఖాన్, బిస్మిల్, రోషన్ సింగ్‌లు ఆదర్శం

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ : దేశభక్తికి నిలువెత్తు నిదర్శనాలైన అష్ఫాకుల్లా ఖాన్, పండిత్ రాంప్రసాద్ బిస్మిల్, ఠాకూర్ రోషన్ సింగ్‌ల త్యాగాలు నేటి తరానికి ఆదర్శమని జిల్లా పరిషత్తు ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. మురళికృష్ణా అన్నారు. బోడెద్దులపల్లిలోని జిల్లా పరిషత్తు ఉర్దూ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అష్ఫాకుల్లా ఖాన్ వర్ధంతి సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వీరి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. "ముందుగా మనమందరం భారతీయులంబీ మతభేదాలు దేశ ఐక్యతను దెబ్బతీయకూడదు" అని పేర్కొంటూ, హిందూ–ముస్లిం ఐక్యతతోనే స్వాతంత్ర్య పోరాటం విజయవంతమైందని గుర్తు చేశారు. అష్ఫాకుల్లా ఖాన్, రాంప్రసాద్ బిస్మిల్, రోషన్ సింగ్‌లు దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికంబాన్ని ముద్దాడిన మహనీయులని కొనియాడారు. కాకోరీ రైలు దోపిడి నేపథ్యాన్ని వివరిస్తూ, 1925 ఆగస్టు 9నఅష్ఫాకుల్లా ఖాన్, రాంప్రసాద్ బిస్మిల్‌లతో పాటు రాజేంద్ర లాహిరి, ఠాకూర్ రోషన్ సింగ్ తదితరులు ప్రభుత్వ ధనాన్ని తరలిస్తున్న రైలును దోచుకుని సాయుధ ఉద్యమానికి ఊపునిచ్చారని తెలిపారు. అనంతరం బ్రిటిష్ ప్రభుత్వం కేసులు నమోదు చేసి, 1927 డిసెంబర్ 19న అష్ఫాకుల్లా ఖాన్, రాంప్రసాద్ బిస్మిల్, రోషన్ సింగ్‌లకు ఉరిశిక్ష అమలు

చేసినట్లు పేర్కొన్నారు. "నా దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికంబమెక్కిన తొలి ముస్లింనైనందుకు గర్వపడుతున్నాను" అనేఅష్ఫాకుల్లా ఖాన్ చివరి సందేశాన్ని గుర్తు చేశారు.ఆర్య సమాజానికి చెందిన రాంప్రసాద్ బిస్మిల్‌తో సాంప్రదాయ ముస్లింగా ఉన్న అష్ఫాకుల్లా ఖాన్ మధ్య ఉన్న స్నేహం, సమష్టి లక్ష్యం భారత స్వాతంత్ర్యయినేటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. మతోన్మాద శక్తులను ఎదుర్కొని దేశ సమైక్యతను కాపాడుకోవడమే వీరులకు ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అబ్దుల్ కలాం, ఖలీద్, సుబ్బారావు, సనావుల్లాతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికే 'ప్రజా దర్బార్'

బద్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ రితేష్ రెడ్డి

కాశినాయన, మేజర్‌న్యూస్. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, క్షేత్రస్థాయిలోనే పరిష్కారం చూపేందుకు బద్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ రితేష్ రెడ్డి, మాజీ శాసనసభ్యురాలు కె. విజయమ్మ ఆధ్వర్యంలో కాశినాయన మండల కేంద్రంలో 'ప్రజాదర్బార్' నిర్వహించారు. ఈ సందర్భంగా రితేష్ రెడ్డి మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమ ఫలాలు నియోజకవర్గంలోని ప్రతి గడపకూ చేరాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కాశినాయన మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల నుండి ఆయన స్వయంగా వినతులను స్వీకరించారు. ముఖ్యంగా పింఛన్లు, సాగునీటి సరఫరా, గ్రామీణ రోడ్ల నిర్మాణం మరియు రెవెన్యూ సమస్యలపై ప్రజలు పెద్ద ఎత్తున వినతిపత్రాలు సమర్పించారు. ప్రజా దర్బార్‌లో వచ్చిన అర్జీలపై రితేష్ రెడ్డి గారు అక్కడికక్కడే స్పందించారు. కార్యక్రమంలో పాల్గొన్న తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్, ఎస్.ఐ, మరియు ఎలక్ట్రికల్ ఏఈలతో సమీక్ష నిర్వహించి, పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు. "అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. సామాన్యుడు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదు" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు అధిక సంఖ్యలో మండల ప్రజలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకంలో మార్పును విరమింప చేసుకోవాలి

లేకపోతే ఎన్డీఏ ప్రభుత్వ పతనం తప్పదు

పోరాటం చేసే సాధించుకున్న ఉపాధి హామీ చట్టానికి కేంద్రం తూట్లు పొడిచడం దుర్మార్గం

సిపిఐ ఎమ్మెల్యే లిబరేషన్ స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్

బద్వేల్, మేజర్‌న్యూస్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న సవరణలకు వ్యతిరేకంగా ఈనెల 22న రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న 10 వామపక్షాల పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, ఎన్డీఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కుట్రను తిప్పి కొట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ .చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శుక్రవారం భగత్ సింగ్ నగర్ లోని ఆ పార్టీ కార్యాలయంలో ఉపాధి, మేటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుపిఎ ప్రభుత్వంపై ఆనాడు వామపక్షాలు తీసుకువచ్చిన ఒత్తిడి ఫలితంగా రూపుదిద్దుకున్న మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టం మౌళిక స్వభావం కేంద్ర ప్రభుత్వం మారుస్తున్నది. వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్ర్ అండ్ అజీవిక మిషన్ (విబి–జి రాం జి) పేరుతో ఉపాధిహామీ పథకానికి "రాంరాం" పలకనున్నది. పని హక్కుగా ఉన్న పాత చట్టాన్ని మార్చి ఇదొక సాధారణ పథకంగా అమలు చేయనున్నారు. ఇప్పటి వరకు వ్యవసాయ కార్మికులకు డిమాండ్ను బట్టి ఉపాధి కల్పించే విధానాన్ని మార్చివేసి అవసరాన్ని (సప్లయిని) బట్టి పనులు పెట్టడం అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వీర్యం చేయడమే. పనిదినాలు 100 నుండి 125 రోజులకు పెంచనున్నట్లు చెప్పడం ప్రజలను మభ్యపెట్టేందుకే. ఉపాధి కార్డులను హేతుబద్ధీకరిస్తున్నామన్న పేరుతో పెద్ద సంఖ్యలో గ్రామీణ కుటుంబాలను మినహాయిస్తున్నారు. ప్రస్తుతం కూలీల అవసరం లేకుండానే యంత్రాలు కేటాయించి కూలీల డిమాండ్ తగ్గించారు. యంజిఎస్ఆర్ఆజిఎగా ఉన్న ఈ పథకం పేరును మార్చడం మహాత్ముడిని అవమానించడమే అన్నారు. మన రాష్ట్రంపై ఏటా సుమారు నాలుగు వేలకోట్లు అదనపు భారం పడనుంది. మోడీ ప్రభుత్వానికి కీలక మద్దతుగా వున్న తెలుగుదేశం, జనసేన పార్టీలు కొత్త ఉపాధి బిల్లును ఉపసంహరించుకునేటట్లు కేంద్రంపై ఒత్తిడి తేవాలని వారు కోరారు. డిసెంబర్ 22న జిల్లా కేంద్రాలలో వామపక్షాలు పిలుపిచ్చిన ఈ నిరసనల్లో కార్యకర్తలు, ప్రజలు, మేధావులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జకరయ్య ఏరియా కమిటీ సభ్యులు జయరామరాజు, కే. బాబు , చంద్రపాల్, నారాయణ, శివరాం ఉపాధి హామీ పథకం మేటీలు చెన్నయ్య, పోలయ్య, దైవ దానం, రమణ, నరసింహ, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

వైకాపాలో కమిటీ సభ్యులకు ప్రాధాన్యత

ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కమిటీ సభ్యులకు అధిక ప్రాధాన్యత ఉంటుందని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. పోరుమామిళ్ల పట్టణం 4వ సచివాలయం పరిధిలో చిదానందనగర్ ఎంపీటీసీ విజయ్‌కుమారి, గురప్పల ఆధ్వర్యంలో నిర్వహించిన రచ్చబండ సమావేశం, గ్రామ సచివాలయ కమిటీ ఎన్నికల కార్యక్రమానికి ఎమ్మెల్సీ,రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని పేర్కొంటూ, అందుకే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దేశంలోనే ప్రత్యేకత కలిగిన కమిటీ వ్యవస్థను ప్రవేశ పెట్టిందని తెలిపారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కమిటీ సభ్యులకు గౌరవం, గుర్తింపు, బాధ్యతలు అన్నింటిలోనూ పూర్తి ప్రాధాన్యత కల్పిస్తామని ఆయన తెలిపారు. కమిటీ సభ్యులు సైనికుల్లా పనిచేస్తూ ప్రతి గ్రామంలో వైఎస్సార్సీపీ జెండాను ఎగురవేసి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలనే లక్ష్యంతో శ్రమించాలని పిలుపునిచ్చారు. అనంతరం దేవసాని ఆదిత్యరెడ్డి మాట్లాడుతూ, యువత మరియు విద్యార్థులే పార్టీకి భవిష్యత్ శక్తి అని పేర్కొంటూ, జగనన్న పాలనలో ఫీజు రీయింబర్స్‌మెంట్, అమ్మ ఒడి వంటి విద్యా సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని గుర్తుచేశారు. రాబోయే ఎన్నికల్లో యువతను, విద్యార్థులను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లి పార్టీ విజయానికి కృషి చేస్తామని తెలిపారు. ఎన్నుకోబడిన నాయకులు నిబద్ధతతో పనిచేసి గ్రామస్థాయి నుంచే పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సీఎం భాష, జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ రాజశేఖర్, మాజీ సింగిల్ విండో చైర్మన్, పోరుమామిళ్ల మండల అబ్జర్వర్ ప్రభాకర్ రెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు 2వ సచివాలయం అధ్యక్షుడు రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు మరియు 3వ సచివాలయం అధ్యక్షుడు రాజీవ్ భాష, మేధావులు విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గాజులపల్లె రవిచంద్రారెడ్డి, వార్డు మెంబర్ మరియు 1వ సచివాలయం అధ్యక్షుడు హుస్సేన్ పీరా, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు పొదిలి మస్తాన్ మనీ, ఎంపీటీసీలు ఇషాక్, విజయ్ కుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి, గానుగపెంట రాజశేఖర్ రెడ్డి, నారాయణరెడ్డి, రుద్రవరం రాము తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతుల బకాయిల చెల్లింపుకు గడువు ఇవ్వండి

ప్రకృతి వైపరీత్యాలతో రైతాంగం విలవిల

బడా పారిశ్రామికవేతలకు ఓ న్యాయం రైతులకు మరో న్యాయమా

ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని తిప్పలూరు సహకార సొసైటీ లో వ్యవసాయ రుణాలు పొందిన రైతులు తమ రుణాల మొత్తాలను చెల్లించేందుకు వీలుగా గడువు ఇవ్వాలని వైయస్ఆర్సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మాడిశెట్టి శివకుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో రైతులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిప్పలూరు సొసైటీలో మాలెపాడు, పి. వెంకటాపురం, హనుమన గుత్తి, గ్రామాలకు చెందిన రైతులు తమ భూమిని సొసైటీలో తనకా పెట్టి రుణాలు తీసుకున్నారు కానీ గత రెండు సంవత్సరాలుగా పంటలు ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట దిగుబడి లేక రైతులు ఇబ్బందులు పడ్డారు. అయితే సొసైటీ అధికారులు తుదకు రైతుల భూములను వేలం వేసేందుకు సిద్ధపడటం దారుణమని అన్నారు. ప్రస్తుతం రైతులు బుడ్డ శనగ సాగు చేసి ఉన్నారని ఈ నేపథ్యంలో రైతులకు సమయం ఇవ్వాలని తాము అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం గాలికి వదిలి బడా వ్యాపారవేతల కంపెనీలకు కొమ్ము కాస్తున్నారని తెలిపారు. దేశానికి అన్నం పెట్టే రైతుకు ఎంత చేసిన తక్కువే ఎంత ఇచ్చినా తక్కువే ఆరుగాలం కష్టపడి పంట పండించే రైతు కష్టం వర్ణాతితం అని అన్నారు. రైతు ఎంత కష్టపడినా సంపాదన గోరంతే కానీ కష్టాలు కొండంత అని గుర్తు చేశారు. ఓ వైపు దేశంలో బడా పారిశ్రామికవేత్తల రూ. లక్షల కోట్లు రుణ మొత్తాలను కేంద్రం ప్రభుత్వం మాఫీ చేస్తుందని ఆయన గుర్తు చేశారు. కానీ దేశానికి వెన్ను ముకగా నిలిచిన రైతుల రుణాలపై కఠినంగా వ్యవహరించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రైతుల అవసరాల కోసం తీసుకున్న రుణాలను మాఫీ చేయకపోవడంతో పాటు రైతుల దీన పరిస్థితిని గుర్తించకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆయన దుయ్యపట్టారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సొసైటీ లో రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రుణాలు మాఫీ చేయకపోతే రైతులకు ఆత్మహత్యలే శరణ్యమని రైతులు వాపోతున్నట్లు ఆయన తెలిపారు. రైతుల సమస్యపై జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేస్తామని తెలియజేశారు. రైతుల ప్రయోజనాలే పరమావధిగా అధికారులు వ్యవహరించాలని ఆయన హితవు పలికారు.

ఉప్పలూరులో విద్యార్థులకు అవగాహన

ముద్దనూరు, మేజర్‌న్యూస్: ముద్దనూరు మండలం, ఉప్పలూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టినట్టు ముద్దనూరు సిఐ నాగేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు వాటిపైన తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల్య వివాహాల నివారణ, వాటి ద్వారా సంభవించే అనర్థాలు తదితర వాటిపైన విద్యార్థులకు అవగాహనను కలిగించినట్లు తెలిపారు. అలాగే ముఖ్యమైన హెల్ప్ లైన్ నెంబర్లను ఎలా వినియోగించుకోవాలన్న వాటిపైన విద్యార్థిని విద్యార్థులకు నిశదీకరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ముద్దనూరు ఎస్సై మైనుద్దీన్, ఆ పాఠశాల టీచర్లు తదితరులు పాల్గొన్నట్లు ముద్దనూరు సీఐ నాగేష్ బాబు వివరించారు.

మంచి కార్యకర్తను కోల్పోయాం



బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ : వైసీపీ సానుభూతిపరుడు కస్వరాజు నరసింహారావును కోల్పోవడం బాధాకరమని మైదుకూరు మాజీ ఎమ్మెల్యే వైసీపీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ రఘురాం రెడ్డి పేర్కొన్నారు. గురువారం బ్రహ్మంగారిమఠంలో మరణించిన కస్వరాజు నరసింహారావు మృతదేవకానికి శుక్రవారం నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంతకుముందు జిల్లా పరిషత్ చైర్మన్ ముత్యాల రామ్ గోవింద్ రెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులు ఓదార్చి ఆ కుటుంబానికి అండగా ఉంటామన్నారు ఆ పార్టీ మండల అధ్యక్షుడు రత్తకుమారు భాస్కర్ రెడ్డి గురుమూర్తి తదితరులు ఉన్నారు

దొంగలను పట్టుకొని తమకు న్యాయం చేయాలి

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: దొంగలను పట్టుకొని తమకు న్యాయం చేయాలని వల్లంకొండు దామోదర్ కోరారు. శుక్రవారం ఆయన స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలోని లక్ష్మీ నగర్ లో ఈ సంవత్సరం మార్చి ఏడవ తేదీన 19వ నెంబర్ ఇంటిలో జరిగిన భారీ దొంగతనం కేసులో దొంగలను పోలీసులు పట్టుకొని మా అన్న కుటుంబానికి న్యాయం చేయాలని తెలిపారు. 850 గ్రాముల బంగారు, 60 గ్రాములు వెండి, 7లక్షల 70వేల రూపాయలు నగదు చోరి జరిగినట్టు ఆయన తెలిపారు. మార్చి 9 న రూరల్ పోలీసులు విచారణ చేసి కేసు నమోదు చేసారన్నారు. కేసు నమోదు చేసి 9 నెలలు అవుతోందని, త్వరగా దొంగలను పట్టుకొని న్యాయం చేయాలని కోరారు.

ట్రాక్టర్ కిందపడి వృద్ధుడు మృతి

రాజుపాళెం,మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వెలవలి గ్రామానికి చెందిన కౌలూరు నాగరాజు (67) అనే వృద్ధుడు శుక్రవారం ట్రాక్టర్ కిందపడి మృతి చెందినట్లు రాజుపాళెం ఎస్ ఐ వెంకటరమణ తెలిపారు. పొలానికి వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో నాగరాజు వడ్ల బస్తాలతో వెళుతున్న ట్రాక్టర్‌ను ఎక్కడం జరిగిందన్నారు ట్రాక్టర్ గ్రామ సమీపం లోకి రాగానే డ్రైవర్ ప్రమాదవశాత్తు రోడ్డుపై ఉన్నరాయిని ఎక్కించడంతో డ్రైవరు ప్రకనే కూర్చున్ననాగరాజు అదుపుతప్పి క్రింద పడిపోవడం జరిగిందన్నారు ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన వృద్ధుడిని చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరులోని ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు నాగరాజు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు అన్నారుఈ సంఘటనపై కేసు నమోదు చేసి నాగరాజు మృతి దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు

కలసపాడు యస్.ఐ. సుభాన్‌ను సన్మానించిన టీడిపి నాయకులు

కలసపాడు,మేజర్‌న్యూస్: కలసపాడు మండలపోలీస్ స్టేషన్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా యస్.ఐ.సుభాన్‌ను ఎగువ తంబళ్లపల్లె టిడిపి నాయకులు కలసపాడు మండల మాజీ సహకార బ్యాంకు సొసైటీ ప్రెసిడెంట్ పల్లె ఉమామహేశ్వర్ రెడ్డి ప్రస్తుత తడుకు వాగు చైర్మన్ గంగసాని వెంకటరెడ్డి, కలసపాడు మండల సోషల్ మీడియా కార్యదర్శి మల్‌రెడ్డి పంచాయతీ ప్రెసిడెంట్ మాలిరెడ్డి వెంకీ, ఎగువ తంబళ్లపల్లి డీలర్ దాదా హయత్, కార్యక్రమంలో శాలువా పూల మాలలతో సన్మానించారు, మండలంలో శాంతి భద్రతలకు సహకరించాలనివారు కోరారు.

ముసల్ రెడ్డి పల్లెలో సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేసిన అజ్జగుట్టు రఘునాథరెడ్డి

సింహాద్రిపురం, మేజర్‌న్యూస్: సింహాద్రిపురం మండల పరిధిలోని ముసల్ రెడ్డి పల్లె గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను వేంపల్లె ఇంచార్జ్ అజ్జగుట్టు రఘునాథరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ రోడ్డు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

6.60. లక్షలతో మంజూరైన సి.సి. రోడ్

పనులు ప్రారంభించిన ఎంపీడీవో సర్పంచ్

పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: మండలంలోని. చెర్లోపల్లి గ్రామపంచాయతీ భైరవ గుట్ట గ్రామం గాలం నరసింహ ఇంటి నుండి మొదలుకొని కడపబి పులివెందుల రోడ్డు మీదుగా నాగయ్య పల్లె రోడ్డు వరకు. 6.60. లక్షలతో ఎం.జి.ఎన్ఆర్ఇ.జి.ఎస్. నిధుల ద్వారా మహానాడు కార్యక్రమంలో మంజూరైన సి.సి రోడ్డు ను శుక్రవారం నాడు చెర్లోపల్లి సర్పంచ్ సంగటి గంగిరెడ్డి మరియు ఎంపీడీవో జగన్మోహన్ రెడ్డి ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి రహమతుల్లా ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శి చంద్ర గ్రామస్తులు పాల్గొన్నారు.. చెర్లోపల్లి గ్రామ పంచాయతీకి నిధులు మంజూరు చేసినటువంటి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ పుత్తా నరసింహారెడ్డి, శాసనసభ్యులు పి కృష? చైతన్య రెడ్డి కి ధన్యవాదములు తెలియజేశారు.

ఏపీజీబీ ఖాతాదారుల కుటుంబ సభ్యులకు రెండు లక్షల బీమా చెక్కులు అందచేత

ఏపీజీబీ మేనేజర్ కొణిదెల నాగేశ్వరరావు

దువ్వూరు, మేజర్‌న్యూస్ : గుడిపాడు గ్రామంలో ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఖాతాదారులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయల చెక్కులు అందజేసినట్లు గుడిపాడు ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నాగేశ్వరావు తెలిపారు. మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏపీజీబీ ఖాతాదారులు దొడ్ల రామాంజినేయులు మరియు ఉయ్యాలవాడ రమణమ్మ ల కుటుంబ సభ్యులకు శుక్రవారం బ్యాంకు మేనేజర్ కొణిదెల నాగేశ్వరరావు రూ. 2 లక్షల బీమా చెక్కులనువారి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఖాతా దారుయుడు ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన లో 436మరియు సురక్ష యొజన రూ. 20- బీమాను నమోదు చేసుకొని ఈ పథకాలను సద్వినియెగం చేసుకోవాలని అయన తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు

బొల్లవరంలో జరిగే హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ఈ నెల 21వ తేదీ ఆదివారం స్థానిక బొల్లవరం బస్తీ నందు బొల్లవరం లో జరిగే హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని హిందూ సమ్మేళన సమితి సభ్యులు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. స్థానిక బొల్లవరం లోని శ్రీదేవి భూదేవి ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం ఉదయం 9 నుండి 12.30 వరకు జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వేదాంత గీత శివం పౌండేషన్ అధ్యక్షులు ఆచార్య అభినవ శంకరానంద స్వామీజీ, శివదర్శనానంద స్పిరిచ్యువల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సరస్వతి మాతాజీ, ముఖ్య వక్తలుగా ప్రాంత సదాపేన ప్రముఖ్ ఓలేటి సత్యనారాయణ పాల్గొంటారని వివరించారు. కావున బొల్లవరం, బుడ్డాయపల్లె, భాకరాపేట, తిమ్మయ్య కాలనీ, పొట్టి పాడు రోడ్డు, వైఎస్ నగర్, కాల్వకట్ట, ఎన్.వి.బి.ఆర్ కాలనీ, వెంకటాద్రి కాలనీ, శ్రీనగర్ కాలనీ, శ్రీనివాస కాలనీ, సాయి బాలాజీ హోమ్స్ కాలనీ, దత్తాత్రేయ కాలనీ వాసులు పాల్గొనాలని సూచించారు.

పాకిస్థాన్ లో చిక్కుకున్న మన దేశ జాలర్లను రక్షించిన భారత నేవీ అధికారి కొండపేట రమణారెడ్డి.కి అభినందనలు



కలసపాడు: మేజర్ న్యూస్: భారత దేశ నేవీలో అధికారిగా విధులు నిర్వహిస్తున్న కలసపాడు మండలం లోని కొండపేట గ్రామ నివాసి పాలకొలను రమణారెడ్డి, సాహసోపేతంగా రక్షించిన ఘటనలో కలసపాడు మండలం కొండపేట చెందిన పాలకొల రమణారెడ్డి సాహసోపేతంగా దేశసేవలో ఆయన చూపిన ధైర్యసాహసాలను గుర్తించిన రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయనకు సీజీసీ మెడల్ ప్రదానం చేయాలని ఆదేశించారు. సాధారణ పేద కుటుంబంలో జన్మించి ప్రాణాలను పణంగా పెట్టి మత్స్యకారుల కుటుంబాలను కాపాడిన రమణారెడ్డి సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు. ఈ నేపథ్యంలో, గత నాలుగు నెలలుగా విధి నిర్వహణలో ఉండటంతో అందుబాటులో లేని రమణారెడ్డి ప్రస్తుతం లీవ్‌లో పోరుమామిళ్లకు వచ్చిన సందర్భంగా, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి శుక్ర వారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించడం జరిగింది. నియోజకవర్గం ఐ.టి. వింగ్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు సాయి నారాయణరెడ్డి, మండల వాలంటరీ అధ్యక్షులు శివ, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంరక్షణే పోలీసుల ధ్యేయం

సైబర్ క్రైమ్, అసాంఘిక కార్యకలాపాలపై అవగాహన

డీఎస్పీ మురళీ నాయక్

వేంపల్లె, మేజర్‌న్యూస్: మహిళల బద్రత, సంరక్షణే పోలీసుల ధ్యేయమని పులివెందుల డిఎస్పీ బి.మురళీ నాయక్ వెల్లడించారు. శుక్రవారం స్థానిక క్రిస్టియన్ కాలనీలో మహిళా బద్రత, సైబర్ క్రైమ్, తదితర అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వివిధ చట్టాలపై అవగాహన కలిగిండాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, జూదానికీ దూరంగా మెలగాలని సూచనలు చేశారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇతరులకు వీటిపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని సూచించారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె సీఐ టి.నరసింహులు, తిరుపాల్ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాదర్బార్ నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలో తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే మరియు ఇంచార్జ్ రితేష్ రెడ్డి లు శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల అర్జీలు ప్రజల నుండి రావడం జరిగింది. వారు సమస్యలు విని సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏడి, ఎంపీడీవో మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

రక్తదానం చేద్దాం నిండు ప్రాణం కాపాడదాం

జననేత జన్మదిన మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేద్దాం

పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పిలుపు

పులివెందుల, మేజర్‌న్యూస్: వైఎస్సార్సీపీ గ్రామ,మండల,నియోజకవర్గ స్థాయి నాయకులకు, కార్యకర్తలకు,అభిమానులకు అందరికీ తెలియజేస్తూ వైఎస్ఆర్సిపి పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ 21.12.2025వ తేదీ ఉదయం 7:30 నిమిషాలకు మన ప్రియతమ నాయకులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని పులివెందుల లోని స్థానిక భాకరాపురంలోని వైఎస్సార్ ఆడిటోరియం నందు సర్వమత ప్రార్థన లు, కేక్ కటింగ్ కార్యక్రమం తదుపరి మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు, పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, వైఎస్ మదన్ మోహన్ రెడ్డి, ఎస్వీ సతీష్ రెడ్డి, దుష్యంత్ రెడ్డి తదితరులు పాల్గొననున్నారు. కావున ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసి నిండు ప్రాణాన్ని కాపాడాలని మెగా రక్త దాన శిబిరాన్ని విజయవంతం చేయాలని వైయస్ మనోహర్ రెడ్డి పిలుపు నిచ్చారు.

ఉపాధి హక్కును హరించే జీ-రామ్-జీ బిల్లు ఆమోదం ప్రజాస్వామ్యానికి మరో చీకటి రోజు

కడపలో గాంధీకి వినతి పత్రం ఇచ్చిన సీపీఎం నేతలు



కడప సిటీ, మేజర్‌న్యూస్: ఉపాధి హక్కును హరించే జీ–రామ్–జీ బిల్లు ఆమోదం ప్రజాస్వామ్యానికి మరో చీకటి రోజు అని శుక్రవారం నాడు కడప నగరంలోని ఐటిఐ సర్కిల్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్ద పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికులు, కూలీలకు చేసిన ఘోర నమ్మకద్రోహమని, ఇది దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి రోజని తెలిపారు. ఎంఎన్ఆర్ఈజీఏ ఎవరి దయ మీద వచ్చిన పథకం కాదని, అది ప్రజల పోరాటాల ఫలితంగా సాధించుకున్న చట్టబద్ధమైన ఉపాధి హక్కుని తెలిపారు. పని అడిగితే పని ఇవ్వాల్సిందే అనే బాధ్యతను ప్రభుత్వంపై మోపిన చట్టమని, అలాంటి హక్కు ఆధారిత చట్టాన్ని రద్దు చేసి, ఉపాధిని కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా ఇవ్వబడే భిక్షగా మార్చడం ఈ బిల్లులోని అసలు ఉద్దేశమన్నారు. ఈ బిల్లును పార్లమెంటులో చర్చ లేకుండా, ప్రజాస్వామ్య సంప్రదాయాలను తుంగలో తొక్కుతూ ఆమోదించడం, ప్రతిపక్షాలకు మాట్లాడే సమయం ఇవ్వక పోవడం, సెలక్ట్ కమిటీకి పంపాలన్న డిమాండ్‌ను తిరస్కరించడం పూర్తిగా నియంతృత్వ పద్ధతిలో చట్ట నిర్మాణం చేసినట్టేనన్నారు. రెండు రోజులలోనే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పని పొందే హక్కు ఉన్న చట్టాన్ని బుల్డోజర్‌లా కూల్చివేశారని, పేదల ఉపాధిపై, జీవనంపై ప్రభుత్వం బుల్డోజర్ మోడల్‌ను అమలు చేసిందన్నారు. మహాత్మా గాంధీని చంపిన గాడ్సే వారసులే ఈ రోజు గాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని కూడా చంపారని, ఉపాధి హామీని మతతత్వ రంగును పులమటానికి జి రామ్ జి వచ్చే విధంగా బిల్లు ను తీసుకొచ్చారన్నారు. గాంధీ పేరును, ఆయన మత సామరస్య ఆలోచనలను తుడిపేసి హిందుత్వానికి అనుగుణంగా 'జీ–రామ్–జీ' పేరుతో తెచ్చిన కొత్త చట్టం ద్వారా ఉపాధి హామీని హక్కు నుంచి తీసేసి కేంద్ర ప్రభుత్వ దయపై ఆధారపడే పథకంగా దిగజార్చారన్నారు. ఎంఎన్ఆర్ఈజీఏను రక్షించండి అనే నినాదంతో దీరెకాలిక పోరాటాలు ఈ చట్టాన్ని పూర్తిగా వెనక్కి తీసుకునే వరకు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అన్వేష్, దస్తగిరిరెడ్డి, కామనూరు శ్రీనివాసులరెడ్డి, నగర కమిటీ సభ్యులు చంద్రరెడ్డి, జమీల, వెంకటేశ్వర్లు, నాయకులు రామకృష్ణారెడ్డి, నరసింహ, నారాయణరెడ్డి, శంషాద్, విజయ్, తిమ్మయ్య, ప్రవీణ్ కుమార్, రఘు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ దివ్యంగుల దినోత్సవం

ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్: భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక పట్టణ పరిధిలో ని ఎంపీపీ ఎస్ రెండవ వార్డులో ఉన్న భవితా కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ శివప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవయవ లోపాన్ని మరిచి స్వశక్తితో గర్వంగా జీవించేందుకు ప్రయత్నించాలన్నారు. ప్రతి ఒక్క దివ్యాంగ విద్యార్థి కచ్చితంగా బడిలో పేరు నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ప్రత్యేక ఉపాధ్యాయులు ఈ భవిత కేంద్రంలో పనిచేస్తున్నారని వారి యొక్క సేవలు ప్రతి ఒక్క దివ్యంగా విద్యార్థి సద్వినియం చేసుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి వారి యొక్క సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయవలసిందిగా కోరారు. స్పెషల్ ఒలంపిక్స్‌లో రాష్ట్రస్థాయిలో ఎస్. మహమ్మద్ ఇర్ఫాన్ మొదటి స్థానం సాధించారని తెలిపారు. జిల్లా స్థాయిలో వి. రామ్ చరణ్ రెడ్డి 100 మీటర్ల మొదటి స్థానం సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండవ భాగం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు విజయలక్ష్మి, శివరాంరెడ్డి, హెలినా, మస్తాన్ వల్లి ప్రత్యేక ఉపాధ్యాయులు రవికుమార్, నిర్మల పాల్గొన్నారు.

గేయానికి గజ్జ కట్టి నృత్యం చేయించిన అభ్యుదయ రచయిత గజ్జల మల్లారెడ్డి

గజ్జెల మల్లారెడ్డి శత జయంతి సదస్సులో ఆచార్య రాచపాలెం

వై వి యు, పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: రాయలసీమ అస్తిత్వాన్ని చిరునామాగా చేసుకొని, తెలుగు గేయానికి గజ్జ కట్టి నృత్యం చేయించిన అభ్యుదయ రచయిత గజ్జెల మల్లారెడ్డి అని కేంద్ర సాహిత్య అకాడెమీ పురస్కార గ్రహీత ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి అన్నారు. యోగి వేమన విశ్వ విద్యాలయం తెలుగు శాఖ, కేంద్ర సాహిత్య అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో గజ్జెల మల్లారెడ్డి శత జయంతి సదస్సు విశ్వవిద్యాలయంలోని మొల్ల సమావేశ మందిరంలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో ప్రారంభోపన్యాసం చేసిన ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తరువాత భారత ప్రభుత్వం భాషల పట్ల వారధిగా పనిచేయడానికి కేంద్ర సాహిత్య అకాడమీని ఏర్పాటు చేశారన్నారు. గజ్జెల మల్లారెడ్డి రాయలసీమ అస్తిత్వాన్ని చిరునామాగా చేసుకున్నాడని, తెలుగు గేయానికి గజ్జకట్టి నృత్యం చేయించాడన్నారు. అభ్యుదయ సాహిత్యానికి కడప జిల్లా కవులు ప్రధాన భూమిక పోషించారని, వారిలో రాచమల్లు రామచంద్రా రెడ్డి , కేతు విశ్వనాథ రెడ్డి, సొరుంజయరాం గజ్జెల మల్లారెడ్డి తదితరులు ఉన్నారని అన్నారు. మల్లారెడ్డి వేమన లాగే ప్రజల్లో తిరిగాడని, అందుకే ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు కవిత్వంగా మార్చాడన్నారు. పూర్వ రచయితల సాహిత్యాన్ని ఇప్పుడు పునర్మూల్యాంకనం చేయడానికి కొన్ని మౌలికమైన ప్రశ్నలు అవసరమౌతాయని విశదపరిచారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన యోగి వేమన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో జరిగే కార్యక్రమాలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో చర్చకు రావాలని, గజ్జెల మల్లారెడ్డి సరళమైన భాషలో, క్లుప్తంగా,వ్యంగ్యాత్మకన్గా రాస్తారని, రాజకీయ విమర్శ చాలా సూటిగా ఉంటుందని ఉదహరించారు. విద్యార్థులు తాము చదువుతున్న కోర్సులకు అతీతంగా విభిన్న విషయాల్లో అవగాహన సాధించినప్పుడే సంపూర? జ్ఞాన వంతులు అవుతారని అన్నారు. నూతన విద్యా విధానంలో కేంద్ర ప్రభుత్వం మాత్ర భాషకు ప్రాధాన్యత ఇస్తోందని, సైన్స్, మేనేజ్మెంట్ విద్యార్థులు కూడా తెలుగు భాషా సాహిత్యాలను అధ్యయనం చేయాలని కోరారు. పుస్తకాలను చదవడం విద్యార్థులు ఒక వ్యసనంగా మార్చుకోవాలన్నారు. శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం ప్రాచ్య పరిశోధనా సంస్థ సంచాలకులు ఆచార్య పిసి వెంకటేశ్వర్లు గజ్జెల మల్లారెడ్డి ఆత్మకథ అయిన ఆత్మసాక్షిపై మాట్లాడారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం స్వంత ఆస్తులు అమ్ముకున్న నిజమైన వామపక్ష మేధావిగా ఆయనను అభివర్ణించారు. మల్లారెడ్డి అనువదించిన సుహృల్లేఖనం, దమ్మపథం గ్రంథాలపై ప్రముఖ విమర్శకులు డా. పి. సంజీవమ్మ మాట్లాడారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు మేడిపల్లి రవికుమార్ మాట్లాడుతూ కమ్యూనిజం సిద్ధాంతం ద్వారా కవిగా ఎదిగిన వ్యక్తి మల్లారెడ్డి అని, ఇదొక అరుదైన విషయం అన్నారు. మాట్లాడుకునే భాషలో కవిత్వం రాశారని, అవి గేయాలై ఆకట్టుకున్నాయన్నారు. గజ్జెల మల్లారెడ్డి గేయాల్లోని నిర్మాణ పద్ధతులను తెలుగు శాఖ ఆచార్యులు డాక్టర్ ఎస్.ఈశ్వర రెడ్డి ఉదాహరణలతో వివరించారు. ఈ సదస్సులో కేంద్ర అకాడెమీ ప్రతినిధి టి.ఎస్. చంద్రశేఖర రాజు, సాహిత్య తెలుగు శాఖ ఆచార్యులు పి.రమాదేవి, జి. పార్వతి, ఆర్ట్స్ డీన్ ఆచార్య కె. గంగయ్య, పరిశోధకులు,పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

రెండు పోలియో చుక్కలు వేయించి పిల్లల భవిష్యత్తు కాపాడాలి

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ వారి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేయించి పిల్లల భవిష్యత్తు కాపాడాలని మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య తెలిపారు. ఈ నెల 21తేది ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ప్రొద్దుటూరు సిర్డ్స్ వారు నిర్వహించిన ర్యాలీ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుడే పుట్టినబిడ్డ నుండి 5సంవత్సరాలలోపు పిల్లలకు అందరికి రెండు పోలియో చుక్కలు వేయించి వారి బంగారు భవిష్తు ను కాపాడాలన్నారు. పోలియో రహిత సమాజానికి ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సిర్డ్స్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, డిహెచ్ఈఓ శోభరాణి, హెల్త్ సెక్రటరీ ఉదయలక్ష్మి, అంగన్వాడీ, ఆషా లు తదితరులు పాల్గొన్నారు.

పులివెందులలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తా

పులివెందుల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు విజయ

పులివెందుల మేజర్ న్యూస్: పులివెందులలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పులివెందుల లో నాయకులతో, కార్యకర్తలను సమన్వయ పరచుకుంటూ స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని, పులివెందులలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానని పులివెందుల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు విజయ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పులివెందుల రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు షర్మిల ఆదేశాల మేరకు పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ధ్రువ కుమార్ రెడ్డి ఆలోచనల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అన్నారు. నాయకులు ప్రజలకుఎప్పటికీ అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు వెళ్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా ఇందిరమ్మ రాజ్య స్థాపనే కాంగ్రెస్ లక్ష్యమని కృషి చేస్తామని తెలిపారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయండి

పులివెందుల మేజర్‌న్యూస్: డిసెంబర్ 21 తేదీన ప్రభుత్వ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ ద్వారా పల్స్ పోలియో టీకా కార్యక్రమం నిర్వహించ బడుతుంది. ఈ కార్యక్రమంలో 0 నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి ఉచితంగా పోలియో చుక్కలు వేయబడతాయి. పోలియో అనేది పిల్లల్లో శాశ్వత అంగవైకల్యానికి దారి తీసే ప్రమాదకరమైన వ్యాధి. ఈ వ్యాధిని పూర్తిగా సమాజం నుండి తొలగించాలంటే ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం అత్యంత అవసరం. మీ బిడ్డకు అన్ని సాధారణ టీకాలు పూర్తయినప్పటికీ, పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించండి. డిసెంబర్ 21వ తేదీన మీకు సమీపంలోని పల్స్ పోలియో బూత్‌లలో, 22, 23 వ తేదీలలో ఇంటింటికీ వచ్చే ఆరోగ్య సిబ్బంది ద్వారా కూడా పోలియో చుక్కలు వేయబడతాయని పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు.

సూర్య www.suryaa.com
శనివారం 20 డిసెంబర్ 2025

పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి కేసును త్వరగా పూర్తి చేయాలి : డిఎస్పి మురళి నాయక్

పులివెందుల మేజర్న్యూస్: పోలీస్ స్టేషనుకు వచ్చే ప్రతి కేసును ఆన్లైన్లో నమోదు చేయాలని పులివెందుల డిఎస్పి మురళి నాయక్ అన్నారు. జేఎన్టీయూ కళాశాలలో కంప్యూటర్ కానిస్టేబుళ్లు నియోజకవర్గంలోని పోలీసులకు జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కేసులను టెక్నాలజీ ఆన్లైన్ లో నమోదు చేయాలని కేసులు గురించి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్కు వచ్చే ప్రతి కేసును త్వరగా పరిష్కరించి పూర్తి చేయాలన్నారు అలాగే ప్రభుత్వం నుంచి వచ్చే పిటిషన్లు జిల్లా ఎస్పీ జిల్లా కలెక్టర్ నుంచి వచ్చే పిటిషన్లను సామరస్యంగా పరిష్కరించి త్వరగా పూర్తిచేయాలని సూచించారు. స్టేషన్కు వచ్చి పిఎస్ చేసే ప్రజల పట్ల పోలీసులు కూడా మంచిగా ప్రవర్తన చేసి కేసు లు నమోదు చేసి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషనుకు వచ్చే చిన్న కేసైనా ఆన్లైన్లో పొందుపరచాలన్నారు.కార్యక్ర మంలో సిఐ రమణ ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిని కలిసిన నెల్లూరు ఇన్చార్జ్ మేయర్



పులివెందుల, మేజర్న్యూస్: ఎమ్మెల్సీ భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డిని కలిసిన నెల్లూరు నగరపాలక సంస్థ ఇంచార్జ్ మేయర్గా బాధ్యతలు స్వీకరించిన పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ విజయవాడలోని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ మేయర్గా బాధ్యతలు స్వీకరించిన పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

వైఎస్ఆర్ జిల్లా ప్రజలకు డి.పి.ఓ క్షమాపణ చెప్పాలి

వైకాపా సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. తవ్వా వెంకటయ్య

కడప టౌన్, మేజర్న్యూస్: వైయస్సార్ కడప జిల్లా పైన అనుచిత వ్యాఖ్యలు చేసి కడప జిల్లా ఖ్యాతిని,గౌరవాన్ని, మంటగలిపిన వైఎస్ఆర్ కడప జిల్లా డి.పి.ఓ రాజ్యలక్ష్మి కడప జిల్లా ప్రజలకు, సర్పంచులకు క్షమాపణ చెప్పాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డా. తవ్వా వెంకటయ్య డిమాండ్ చేశారు. ఇటీవల అమరావతిలో జరిగిన రాష్ట్ర పంచాయతీరాజ్ అధికారుల సమీక్ష సమావేశంలో కళా రంగానికి చెందిన సాక్షాత్తు ఉప ముఖ్యమంత్రితోనే వైయస్సార్ కడప జిల్లా డిపిఓ రాజ్యలక్ష్మి కడప జిల్లాపై వివాదాస్పదమైన వ్యాఖ్యలు చేసి కడప జిల్లాపై విషం చిమ్మారని అందుకు డి.పి.ఓ కడప జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కడప అంటే బాంబులు వేస్తారు. కడప అంటే యుద్ధం చేయాలని ఆమె చెప్పారని గత రెండు మూడు దశాబ్దాలుగా కడప జిల్లాలో ఎక్కడ బాంబులు వేశారో ఆమె చెప్పాలని ఆయన కోరారు. కవులకు, కళాకారులకు , మంచితనానికి, నిబద్ధతకు నిక్కచ్చితనానికి మర్యాదకు పుట్టినిల్లైన కడప జిల్లాను ఫ్యాక్షన్ జిల్లాగా ఇప్పటికే సినీరంగం ముద్ర వేసిందని దీన్ని కొనసాగిస్తూ ఆమె కడప జిల్లాను బాంబుల గడ్డగా పేర్కొనడం దారుణమన్నారు. ఇతర ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చి పనిచేసిన అధికారులు ఎంతో మంది ఉన్నారన్నారు. వారిలో కొందరు ఈ జిల్లాలోని స్థిరపడ్డారని ఆయన గుర్తు చేశారు.ఇతర దేశాలకు చెందిన సిపి బ్రౌన్ కూడా తెలుగు నెలలో అనేక జిల్లాలలో పనిచేసినప్పటికీ చివరిగా ఆయన కడప జిల్లాలో సాహితీ సేద్యాన్ని చేసి తెలుగు వైభవాన్ని చాటారని ఈ సందర్భంగా డా.తవ్వా వెంకటయ్య గుర్తు చేశారు.ఉప ముఖ్యమంత్రి చొరవతోనే తనకు డి.పి.ఓ గా ప్రమోషన్ వచ్చిందని చెప్పిన ఆమె ఆయన మెప్పు కోసం కడప జిల్లాను బాంబుల గడ్డగా చిత్రించడం మంచిది కాదన్నారు.ఈ విషయాన్ని ప్రత్యక్షంగా తానే వింటున్న పవన్ కళ్యాణ్ కనీసంగా ఆక్షేపణ చెప్పకపోవడం శోచనీయమన్నారు. డి.పి.ఓ రాజ్యలక్ష్మి కడప జిల్లా పై చేసిన వ్యాఖ్యలను ఉపేక్షించేది లేదని తక్షణం కడప జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పవలసిందిగా డా. తవ్వా వెంకటయ్య డిమాండ్ చేశారు.

విభజన హామీల అమలుకై అహింస మార్గాన పోరాటం

కాంగ్రెస్ రాష్ట్ర నేత డా.తులసిరెడ్డి

వేంపల్లె, మేజర్న్యూస్: రాష్ట్రానికి సంజీవిని వంటి ప్రత్యేకహోదా, విభజన హామీలు అమలుకై వివిధ రాజకీయ పార్టీలతో విద్యార్థి, యువజన, మహిళా, కార్మిక, రైతు, ప్రజా సంఘాలతో కలిసి అహింస మార్గాన సాధన సమితి పోరాడుతుందని కాంగ్రెస్ కమిటీ ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్. తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం విజయవాడలోని ప్రెస్క్లబ్ లో సాధన సమితి ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని విధాల అభివృద్ధి సాధించిన హైదరాబాద్ నగరం తెలంగాణ రాష్ట్రానికి పోయి నందుకు, ఆ మేరకు నవ్యాంధ్ర ప్రదేశ్కి న్యాయం చేసేందుకు అప్పటి యూపీఏ ప్రభుత్వం ప్రత్యేకహోదా, అభివృద్ధి ప్యాకేజీ, దాదాపు రూ. 5 లక్షల కోట్లతో వివిధ ప్రయోజనాలను ప్రకటించిందన్నారు. అయితే ఆ తర్వాత ఏర్పడిన మోడీ ప్రభుత్వం దీన్ని పక్కన పెట్టి రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు. ఇప్పటి వరకు వీటిపై అతిగతి లేదని మండిపడ్డారు. రాష్ట్ర విభజనై 11 ఏళ్లు గడిచిన అమలుకు నోచుకోలేదన్నారు. అలాగే కడప ఉక్కు కర్మాగారం, దుగరాజపట్నం కొత్త ఓడరేవు, విశాఖ, విజయవాడ మెట్రో, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ తదితర వాటిపై పూర్తి నిర్లక్ష్యం చేశారన్నారు. దీంతో పాటు బహుళార్థ, జాతీయ ప్రాజెక్టైన పోలవరం నిర్మాణం నత్తనడకన సాగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆదానీ ప్రదేశ్గా మారిపోతూ ఉందని, దీన్ని అలా కాకుండా చేసేందుకు రాబోయే రోజుల్లో అహింస మార్గం ద్వారా ప్రత్యేకహోదా, విభజన హామీల సాధన సమితి ఆధ్వర్యంలో పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్, సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు బాబు రావు, దోనేపూడి శంకర్, బీసీ, బహుజన ఫ్రంట్ నాయకుడు తాటికొండ నర్సింగరావు, సాధన సమితి నాయకుడు వెంకటేశ్వర రావులు పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నెలో పల్స్ పోలియో కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి

చింతకొమ్మదిన్నె,మేజర్న్యూస్: పోలియో ఒక ప్రమాదకరమైన వైరల్ వ్యాధి. ఇది ప్రధానంగా చిన్న పిల్లలను ప్రభావితం చేసి శాశ్వత పెరాలిసిస్కు దారితీయగలదు. ఈ వ్యాధిని పూర్తిగా నియంత్రించేందుకు పోలియో టీకా లేదా పోలియో చుక్కలు అత్యంత అవసరమని వైద్యులు సూచిస్తున్నారు. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా అమలవుతున్న పల్స్ పోలియో కార్యక్రమం ద్వారా 0-5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ రెండు పోలియో చుక్కలు అందజేయనున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ లక్ష్యంగా పెట్టుకున్న పోలియో నిర్మూలన కార్యక్రమం విజయవంతమై, భారతదేశం ఇప్పటికే పోలియో రహిత దేశంగా గుర్తింపు పొందింది. అయితే పొరుగు దేశాల్లో ఇప్పటికీ పోలియో కేసులు నమోదవుతుండటంతో ముందస్తు జాగ్రత్తగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ ఏడాది ఎంపిక చేసిన కొన్ని రాష్ట్రాల్లో మాత్రమే ఈ కార్యక్రమం నిర్వహించనుండగా, అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా ఉంది. దీనిలో భాగంగా ఈ నెల 21వ తేదీన పోలియో బూత్లలో, అలాగే 21 మరియు 22 తేదీల్లో ఇంటింటి సర్వే ద్వారా 0-5 సంవత్సరాల లోపు ఏ ఒక్క బిడ్డ కూడా మిగిలిపోకుండా పోలియో చుక్కలు వేయనున్నట్లు స్థానిక వైద్యాధికారి డాక్టర్ రాఘవేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా చింతకొమ్మదిన్నె మండల అభివృద్ధి అధికారి కుళ్లాయిబాబుతో పాటు వివిధ లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. అనంతరం పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను అధికారులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సబ్-యూనిట్ అధికారి మురళీధర్, పర్యవేక్షకుడు జనార్దన్, ఆరోగ్య సహాయకుడు బ్రహ్మయ్య, ల్యాబ్ టెక్నిషియన్ ప్రసాద్ పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వివిధ గ్రామాల్లో మొత్తం 80 పోలియో బూత్లు ఏర్పాటు చేసినట్లు ఆరోగ్య పర్యవేక్షకుడు జనార్దన్ తెలిపారు. అనంతరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వ్యాక్సినేటర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యురాలు మాట్లాడుతూ, ప్రతి తల్లిదండ్రి తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. పల్స్ పోలియో కార్యక్రమం దేశ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఒక వెలుగు దీపంలా నిలుస్తోందని ఆమె పేర్కొన్నారు.

బ్రిటన్ లో మాజీ సిఎం ముందస్తు జన్మదిన వేడుకలు

వైఎస్ఆర్సీపి ఎన్ఆర్ఓ గ్లోబల్ కోఆర్డినేటర్లు



వేంపల్లె, మేజర్న్యూస్: వైఎస్ఆర్సీపి అధినేత, ఏపి మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలను యునైటెడ్ కింగ్ డమ్ బ్రిటన్ దేశంలో ఘనంగా నిర్వహించినట్లు వైఎస్సార్సీపీ ఎన్ఆర్ఓ గ్లోబల్ కోఆర్డినేటర్లు ఆలూరి సాంబశివారెడ్డి, డా.చింతా ప్రదీప్ రెడ్డి, ఎల్.ఎన్. జగదీశ్వర్ రెడ్డిలు వెల్లడించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన వారు ఎన్ఆర్ఓ వైఎస్ఆర్సీపి శ్రేణులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనం మెచ్చిన నాయకుడిగా, జననేతగా మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రఖ్యాతి పొందారన్నారు. ఆయన జన్మదిన వేడుకలను బ్రిటన్ దేశంలో నిర్వహించడం సంతోషకరమన్నారు. సంక్షేమ పథకాల సారథి, గ్రామస్వరాజ్య పాలన సంస్థాపకుడు వైఎస్ఆర్సీపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఓ యూకే కన్వీనర్లు సహాయ కన్వీనర్లు, కోర్ కమిటీ సభ్యులు, మహిళా విభాగం సభ్యులు, పెద్ద ఎత్తున యువనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

డిఎల్డిఏ ఈవో డాక్టర్ రాజా తిమ్మారెడ్డి

దువ్వూరు, మేజర్న్యూస్ : పాడి రైతులు ప్రతి ఒక్కరూ పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కడప డి ఎల్ డి ఏ ఈవో డాక్టర్ రాజ తిమ్మారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని బుక్కయపల్లె గ్రామంలో శుక్రవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ లో భాగంగా కడప డీఎల్డీఏ ఈవో డాక్టర్ రాజతిమ్మా రెడ్డి ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం లో 35గేదెలు మరియు ఆవులకు గళకోశవ్యాధులకు చికిత్స, 76దూడలకు నట్టల నివారణమందులు, 72సాదారణ చికిత్స, 156గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. అలాగే పాడి రైతులకు మినరల్ మిక్చర్స్ ప్యాకెట్లను అందించారు.(సెక్స్ స్టార్టడ్ సెమెన్)లింగ నిర్ధారణ వీర్యం గురించి రైతులకు వివరించడం జరిగింది. కార్యక్రమంలో ప్రొద్దుటూరు పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ ఆర్.ధనుంజయరెడ్డి, ఇంచార్జి దువ్వూరు పశువైద్య అధికారి డాక్టర్ సిద్ది రవీంద్రారెడ్డి, పశువైద్యశాల సిబ్బంది,పాడి రైతులు, జీవాల సంరక్షకులు, రైతులు పాల్గొన్నారు.

అంగన్వాడీలు, టీచర్లకు ఎమ్మెల్యే స్మార్ట్ ఫోన్ల పంపిణీ

కమలాపురం,మేజర్ న్యూస్: కమలాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని అంగన్వాడీ టీచర్లకు ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి స్మార్ట్ ఫోన్లు అంగన్వాడీలు, టీచర్లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, పిల్లల హాజరు, పోషకాహార పంపిణీ వంటి వివరాలను ఇకపై డిజిటల్ రూపంలో నమోదు చేయడం ద్వారా సేవలు మరింత సమర్థవంతంగా అదుతాయని, గర్భిణీ బాలింతలు ఆరోగ్య పరీక్షలు సమాచారం, హాజరు వంటి అంశాలను డిజిటల్ రూపంలో భద్రపరిస్తే ప్రభుత్వానికి సరైన డేటా లభించి, సంక్షేమ పథకాల అమలు మరింత మెరుగుపడుతుందని, సాంకేతికతను వినియోగించుకుని విధులను బాధ్యతగా నిర్వహించాలని టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకుడు ఖాదర్ బాషా, దాది,రామయ్య,ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీలత, సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధి ఎమ్మెల్యే పుట్టా

మైదుకూరు, మేజర్న్యూస్: ప్రొద్దుటూరు నందలి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను ప్రత్యక్షంగా కలిసి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి వినతులను స్వీకరించి, వెంటనే పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు..

మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి

సిడిపిఓ వి.సునీత

వేంపల్లె, మేజర్న్యూస్: అంగన్వాడీ కేంద్రాల్లో లబ్ధిదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వేంపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత అన్నారు. శుక్రవారం వేంపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని వేంపల్లె, చక్రాయపేట, వేముల మండలాల్లోని 144 అంగన్వాడీ కేంద్రాలకీ కొత్త మొబైల్ ఫోన్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ ద్వారా అందిస్తున్న పథకాలను మరింత వేగవంతంగా ఆన్లైన్ చేసేందుకు ఏపి ప్రభుత్వం మొబైల్ ఫోన్ లు సరఫరా చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ' పేరు మార్పు చేయడం బిజెపి అవివేక చర్య

కమ్యూనిస్టుల పోరాటాలు పదవి త్యాగాలతో సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం సరికాదు
ఉపాధి హామీ పథకం పేరును యధావిధిగా కొనసాగించాలి – సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి చంద్రశేఖర్ డిమాండ్

తొండూరు మేజర్న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న సవరణ బిజెపి అవివేక చర్య అని కమ్యూనిస్టుల పోరాటాల పదవీ త్యాగాల ఫలితంగా సాధించుకున్న ఉపాధి హామీ చట్టం పేరును మార్చడానికి బిజెపి ప్రభుత్వం ప్రయత్నించడం సరైంది కాదని ఉపాధి హామీ పేరుని యధావిధిగా కొనసాగించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి చంద్రశేఖర్ సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి బి వెంకట రాములు డిమాండ్ చేశారు శుక్రవారంనాడు స్థానిక తొండూరులో విలేకరులతో వారు మాట్లాడుతూ దేశ ప్రజల హక్కుగా ఉన్న ఈ పథకాన్ని రద్దు చేసే కుట్రలను ఖండించాలని నాడు వామపక్షాల ఒత్తిడి ఫలితంగా మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిందని, ఇప్పుడు దీని మౌలిక స్వభావాన్ని ఎన్డీయే సర్కారు మారుస్తున్నదని పేర్కొన్నారు. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ (వీబీ – జే రామ్) పేరుతో ఉ పథకానికి 'రాంరాం' పలకనున్నదని విమర్శించారు. పని హక్కుగా ఉన్న చట్టాన్ని మార్చి ఒక సాధారణ పథకంగా అమలు చేయనున్నదని దుయ్యబట్టారు. వ్యవసాయ కార్మికులకు డిమాండ్ ఆధారంగా ఉపాధి కల్పించే విధానాన్ని మార్చి..అవసరాన్ని (సప్లయిని) బట్టి పనులు కల్పించడం. అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వీర్యం చేయడమేనని వ్యాఖ్యానించారు. పనిదినాలను 100 నుంచి 125 రోజులకు పెంచనున్నట్లు చెప్పడం ప్రజలను మభ్యపెట్టేందుకేనని వామపక్ష

నాయకులు విమర్శించారు. ఉపాధి కార్డులను హేతుబద్ధీకరిస్తున్నామన్న పేరుతో పెద్ద సంఖ్యలోగ్రామీణ కుటుంబాలను ఈ పథకానికి దూరం చేసే విధంగా పన్నాగాలు పన్నుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఒకవైపు ఈ పథకాన్ని మరింత పటిష్టం చేసి గ్రామీణ పేదలకు 200 రోజులు పని దినాలు ప్రకటించడంతోపాటు 500 రూపాయల కనీస కూలీ ఇవ్వాలని వామపక్ష పార్టీలు ప్రజాసంఘాలు ఆందోళన చేస్తుంటే నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ పథకానికి తూట్లు పొడుస్తూ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటు అన్నారు ఈ నెల 22వ తేదీన వామపక్షపార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధపడుతున్నామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అభ్యుదయ వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు వాసుదేవా చారి విద్యార్థి నాయకుడు గజపతి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి శ్రీనివాసరెడ్డికి కమిటీ సభ్యులు వినతి



కడప రూరల్, మేజర్న్యూస్: అయోధ్యలో భవ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ట రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా 2026 జనవరి 21, 22 న నగరంలో వైభవంగా శోభాయాత్రకు అవసరమైన పోలీసు బందోబస్తు, అధికారుల అనుమతుల కోసం శోభాయాత్ర కమిటీ సభ్యులు ద్వారకా నగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవిని శుక్రవారం కలిసి వినతి ద్వారా కోరి, వారిని మర్యాదపూర్వకంగా శోభాయాత్రకు ఆహ్వానించారు. తలపెట్టిన ఆధ్యాత్మిక కార్యక్రమం ప్రశాంతంగా, విజయవంతంగా సాగేలా అధికారులతో తాము మాట్లాడి పూర్తి సహకారం అందిస్తామని శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే మాధవి కమిటీ సభ్యులకు భరోసా ఇచ్చారు.

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

సి.ఐ. ఆర్.మోహన్

కమలాపురం, మేజర్న్యూస్ : మండల పరిధిలో ఉన్న ఆటోలు ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించకుండా తిరగాలని సిఐ,ఆర్ మోహన్ సూచించారు. శుక్రవారం స్థానిక మూడు రోడ్ల కూడలిలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ అవగాహన కల్పించి తగు సూచనలు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి మీ గమ్యాన్ని సురక్షితముగా చేరాలన్నారు. అతివేగముగా వెళ్లి ప్రాణాలు పోగొట్టుకోవద్దన్నారు. మైనర్లకు ఆటోలు ఇస్తే ఓనర్లపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. సర్కిల్ ఉన్న ప్రాంతాలలో ఆటోలను ఎక్కడ పడితే అక్కడ నిలపరాదన్నారు, చాలామంది ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ ఇబ్బంది కలిగిస్తున్నారని అలా చేస్తే చర్యలు తప్పమన్నారు, అడ్డ రోడ్డు ప్రాంతంలో ఆటోలు నడిపేప్పుడు బస్సులోకి అడ్డముగా నిలుపుతున్నారని ఫిర్యాదు వస్తున్నాయని అలా చేస్తే కఠిన చర్యలు తప్పవు అన్నారు. ప్రయాణికులను ఎక్కించిన సమయంలో వాహనాల ముందు సభ్యుడు వెళ్లి వాహనం నిలవ వద్దని అలా చేయడం వలన ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. ఆటోలు నడిపే సమయంలో అధిక సౌండ్ ఉపయోగిస్తున్నారని అది చాలా తప్పు అని అలా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శిగా అన్నలూరు సర్పంచ్

మైదుకూరు, మేజర్న్యూస్: వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, వై.యస్.ఆర్. జిల్లా, మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన అన్నలూరు సర్పంచ్ మాచిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ని పార్టీ "రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి"గా నియమించడమైనది. శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ "రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి"గా నియమించినందుకు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి, ఎంపీ అవినాష్ రెడ్డికి, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆలిండియా యూపీఎస్సీ ఫలితాలలో 77వ ర్యాంక్ సాధించిన కేశంరెడ్డి భవదీప్ రెడ్డి

లింగాల మేజర్ న్యూస్:- లింగాల గ్రామానికి చెందిన కేశంరెడ్డి పెదవెంగళరెడ్డి మనవడు కేశం రెడ్డి భవదీప్ రెడ్డి చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభను చాటుకుంటూ దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన యూపీఎస్సీ – ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసెస్‌లో అఖిల భారత స్థాయిలో 77వ ర్యాంకు సాధించి చరిత్ర సృష్టించారు. కేవలం 22 ఏళ్ల వయసులో, అది కూడా మొదటి ప్రయత్నంలోనే యూపీఎస్సీ సాధించి అందరి ప్రశంసలు అందుకున్నారు. భవదీప్ రెడ్డి తన ఇంజనీరింగ్ విద్యను చెన్నైలో పూర్తి చేశారు. విద్యాభ్యాస దశ నుంచే క్రమశిక్షణ, లక్ష్య స్పష్టతతో ముందుకు సాగిన ఆయన, ఇటీవల విడుదలైన గేట్ పరీక్ష ఫలితాలలో అఖిల భారత స్థాయిలో 49వ ర్యాంకు సాధించడం విశేషం.భవదీప్ తండ్రి నాగిరెడ్డి ఎర్రగుంట్ల సమీపంలోని డీఏపీ పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ విద్య విలువను ఇంట్లోనే బలంగా నాటగా, తల్లి భారతి ఆర్టీపీపీ లో ఏఈఈగా పనిచేస్తూ క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచారు. భవదీప్ రెడ్డి మాట్లాడుతూ తను ఈ విజయాన్ని సాధించడంలో తను యుపిఎస్సి వైపు అడుగులు వేయడంలో ప్రధాన ప్రోత్సాహం అందించిన ది తన పిన్ని ఎమ్మార్వో భార్గవి అని ఆమె తనకు అనునిత్యం మార్గదర్శకంగా నిలుస్తూ ఒక గైడ్ లా తనని ముందుకు నడిపారని ఆమె ప్రోత్సాహం సూచనలు ఐ ఈ ఎస్ సాధించడంలో ఎంతగానో ఉపయోగపడ్డాయని తెలిపారు. ప్రస్తుతం చెన్నైలోని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాలో జూనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారిగా పనిచేస్తున్న భవదీప్ రెడ్డి, తాజాగా విడుదలైన యూపీఎస్సీ ఫలితాలలో ఎంపికై, న్యూఢిల్లీలోని సెక్రటేరియట్‌లో క్యాబినెట్ సెక్రటేరియట్ సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్గా నియామకం పొందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.